ప్రజాశక్తి
బుధవారం 19 మార్చి 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

# డిగ్రీలు చదివి కూలి పనులకు

నిడమర్రులో సిపిఎం ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన రాష్ట్ర నేత సిహెచ్ బాబురావు

- అవీ దొరక్క అవస్థలు
- రాజధాని ప్లాట్లకు బ్యాంకుల్లో దక్కని రుణాలు
- ఎన్నికలప్పుడు హామీలిచ్చిన లోకేష్ మళ్లీ రాలేదు
- బర్త్ సర్టిఫికేట్ కోసం రూ.వేలకు వేలు ఖర్చు
- రాజధాని ప్రజల ఆవేదన
- రాజధాని పనుల్లో స్థానికులకు ప్రాధాన్యమివ్వాలి
- చంద్రబాబు, పవన్ మోడీభజన ఆపి రాష్ట్రానికి నిధులు తేవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

డిగ్రీలు చేసి కూలి పనులు చేయాల్సి వస్తోంది.. వాటికి వెళ్లాలన్నా పనులు దొరకడం లేదు.. వ్యవసాయం కోల్పోయిన తాము ఇప్పుడు ఉపాధి కోసం సతమతం అవుతున్నామని రాజధానిలోని ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం రాజధాని ప్రాంతమైన మంగళగిరి మండలం నిడమర్రులో జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఇతర నాయకులు స్థానికంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని, పనుల్లేక, ఆదాయం రాక ఒకవవైపు.. పన్నులు, రుణ భారాలు, ఒత్తిళ్ల పెరిగి మరోవైపు అస్తవ్యస్తంగా గడుపుతున్నామని చెప్పారు. ఏడేళ్ల తాగునీటి ఛార్జీలు రూ.4800లు ఒకేసారి చెల్లించాలని పేదలను ఒత్తిడి చేస్తున్నారని నోటీసులు చూపారు. మరోవైపు ఇళ్ల బకాయిల పేరుతో వేలాది రూపాయలు వడ్డీలతో సహా చెల్లించాలని బ్యాంకు అధికారులు బెదిరిస్తున్నారని మరికొందరు చెప్పారు. ఇళ్ల స్థలాలు లేని వారికి గతంలో ఇచ్చిన ప్లాట్లు రద్దు చేశారని, మళ్లీ కొత్తగా స్థలాలు కేటాయించలేదని ఆందోళన వెలిబుచ్చారు. దశాబ్దాలుగా 2లో

సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, వేదికపై ఎస్పీ, జెసి తదితరులు

# భూములిచ్చిన వారికి ఉద్యోగాలివ్వండి

- ఉపాధి కల్పనలో స్థానికులకే తొలి ప్రాధాన్యం
- క్షేత్రస్థాయిలో పరిశీలనకు కమిటీ - 10 రోజుల్లో నివేదికకు ఆదేశం
- సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతినిధులు, భూమిలిచ్చిన రైతులతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భవ్య, చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు పొలాలిచ్చిన రైతు కుటుంబాల్లోని అర్హులకు విధిగా ఉపాధి కల్పించాలని, ఉద్యోగాల విషయంలో స్థానికులకు ప్రాధాన్యమివ్వాలని ఆయా కంపెనీల ప్రతినిధులకు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. ఫ్యాక్టరీల ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులతో నరసరావుపేట కలెక్టరేట్‌లో కలెక్టర్ మంగళవారం సమావేశమయ్యారు. జిల్లా అభివృద్ధికి పరిశ్రమల అవసరం చాలా ముఖ్యమని, తామూ ప్రోత్సాహిస్తామని చెప్పారు. భవ్య, చెట్టినాడ్ సిమెంట్ పరిశ్రమలున్న తంగేడ, పెదగార్లపాడు ప్రాంతాల్లోని పొలాలు రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. గ్రామస్తుల తరపున జానీబాషా, సివి రావు లేవనెత్తిన ప్రధాన అంశాలపై రెవిన్యూ, పంచాయతిరాజ్, సర్వే, వ్యవసాయ, ఉద్యాన, గృహ నిర్మాణ శాఖాధికారులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి 10 రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో కంపెనీలు వైద్యశిబిరాలు నిర్వహించాలని, రైతులు పండిస్తున్న పంటలపై అధ్యయనం చేయాలని చెప్పారు. సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవిన్యూ అధికారి మురళి, గురజాల రెవెన్యూ డివిజినల్ అధికారి మురళీ, జిల్లా పరిశ్రమల అధికారి రవీంద్ర, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి నజీనబేగం, జిల్లా పంచాయతి అధికారి భాస్కరరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, ఉద్యాన శాఖాధికారి రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాలరావు, భూములిచ్చిన రైతులు పాల్గొన్నారు.

# పట్టించుకోకుంటే కూలీలకు వడదెబ్బే

- ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పరిస్థితులు, వసతుల లేమిపై డ్వామా పీడీకి వ్యవసాయ కార్మిక సంఘం వినతి
- కూలీలు వలసెళ్లకుండా పనులు కల్పించాలని డిమాండ్

డ్వామా పీడీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వసతుల కల్పనలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చూపుతోందని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు అన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలపై పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటలోని డ్వామా కార్యాలయంలో పీడీ సిద్ధలింగమూర్తికి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ఇటీవల తాము ఉపాధిహామీ పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో మాట్లాడామని, సదుపాయాలేమీ కల్పించడం లేదని చెప్పారని అన్నారు. ఇదే తీరు కొనసాగితే కూలీలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. వ్యవసాయ పనులు ముగియనున్న నేపథ్యంలో మరింత ఎక్కువ మందికి పనులు అవసరమని, ఈ క్రమంలో వలసలను నివారించేందుకు కొత్త పనులను గుర్తించాలని, పని దినాలు పెంచాలని కోరారు. కూలీలు భోజనం చేయడానికి, సేదతీరడానికి గతంలో ప్రభుత్వం గుడారాలు టెంట్లు పంపిణీ చేసే విధానానికి కొన్నేళ్లుగా స్వస్థి పలికారని, వాటిని అందిస్తే కూలీలకు కాస్త ఉపశమనమని చెప్పారు. పని ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా కూలి అందని కారణంగా కుటుంబాలు పోషణ కష్టమవుతోందని చెప్పారు. కూలి డబ్బులు సకాలంలో ఇవ్వడంతోపాటు పే స్లిప్‌లు, వేసవి అలవెన్స, పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు అందరితో సమానంగా కాకుండా వేరుగా, ఆలస్యంగా పనులు చూపుతున్నారని, ఈ పద్ధతి మానుకుని అణగారిన వర్గాలకు పనుల్లో మొదటి ప్రాధాన్యమివ్వాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీడీ సమాధానమిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, నాయకులు కె.నాగేశ్వరరావు, జె.భగత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్.వెంకటేశ్వర్లు

# 12వ పిఆర్‌సి చైర్మన్‌ని తక్షణమే నియమించాలి

**యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు**

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణకు సంబంధించి 12వ పిఆర్‌సి చైర్మన్‌ను తక్షణమే నియమించాలని, 2023 జులై 1 నుండి అమలు కావాల్సిన పిఆర్‌సికి ఇంత వరకూ చైర్మన్‌ను నియమించకపోవటం సరికాదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన యుటిఎఫ్ ఆఫీసు బేరర్స్ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలలైనా ఎన్నికల హామీలు అమలుకు చర్యలు తీసుకోలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే పిఆర్‌సి కమిషన్‌ను తక్షణమే నియమిస్తామని, సకాలంలో డిఎ విడుదల చేస్తామని చెప్పిందని గుర్తు చేశారు. ఇంత వరకూ చైర్మన్‌ను నియమించకపోతే నియామకం జరిగి, వారికి విధి విధానాలు అప్పగించి, సంఘాలతో చర్చలు జరిపి, పిఆర్‌సి అమలు చేయటానికి మరింత అలస్యం అయ్యే అవకాశం ఉందని అన్నారు. దీనిపట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు డిఏలు ఇప్పటికీ చెల్లించలేదని, మరొక డిఏ జూలైకి రాబోతుందని ఇప్పటికైనా డీఎలను తక్షణం చెల్లించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం 2017లో ఇచ్చిన మెమో 57ని ఇంతవరకు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై తక్షణమే స్పందించకుంటే ఉద్యమ కార్యాచరణ తీసుకుంటామని స్పష్టం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి పంచాయతీకి ఒక మోడల్ ప్రాథమిక 2లో

**రంజాన్ సమయాలు**

ఇఫ్తార్ : 6.24 (బుధవారం - సాయంత్రం)

సహర్ : 4.56 (గురువారం - ఉదయం)

## 12వ పిఆర్‌సి చైర్మన్‌ని తక్షణమే నియమించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలను అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని, మిగిలిన ప్రాథమిక పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలని కోరారు. 60 మంది విద్యార్థులు దాటిన ప్రాథమికోన్నత పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలని, మిగిలిన ప్రాథమికోన్నత పాఠశాల యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో సమాంతర మీడియాలను కొనసాగిస్తూ ప్లస్2 పాఠశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు వై.నాగమణి, కోశాధికారి ఎమ్‌డి.దౌల, జిల్లా కార్యదర్శులు ఆదినారాయణ, సాంబశివరావు, గోవిందయ్య, ఆంజనేయులు, షకీలా బేగం, కేథార్‌నాథ్ రంగారావు, ప్రసాద్, ఆడిట్ కమిటీ శ్రీనివాసరావు, కోటిరెడ్డి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు

## మాచర్లలో నేటి నుండి ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో బుధవారం నుండి 22వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు మంగళవారం తెలిపారు. సెరీన్ కాలనీ, వడ్డెరబస్తి ,బ్యాంక్ కాలనీ (అంగన్వాడీ సెంటర్) సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఉంటాయని, పట్టణ ప్రజలందరూ ఆధార్ సంబంధిత సేవలను సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి : సిఐ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి ఎంతో విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పట్టణ సిఐ ప్రభాకరరావు అన్నారు. మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలు గురించి పట్టణ పోలీసులు వినాయకుని గుట్ట, ఇందిరమ్మ కాలనీలలో యువత, తల్లిదండ్రులకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకరరావు మాట్లాడుతూ డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తుందని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు పిల్లలు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలని, పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో సమయానికి పిల్లలు ఇంటికి వచ్చేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రవి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 16 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని పాలిటిక్నిక్ కాలేజీలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. 3 కంపెనీల ప్రతినిధులు చేపట్టిన ఇంటర్వ్యూలకు 26 మంది హాజరవగా 16 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను కంపెనీల ప్రతినిధులతోపాటు కాలేజీ ప్రిన్సిపాల్ బి.వి. రమాదేవి అందించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రవీంద్ర నాయక్, కాలేజీ స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ బి.అంజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

# డిగ్రీలు చదివి కూలి పనులకు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ లేదంటూ ఇళ్లపై రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు. రైతులకు కేటాయించిన ప్లాట్లకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలు ఇవ్వడం లేదన్నారు. రోడ్ల వెడల్పు పేరుతో ఇళ్ల తొలగిస్తామని అధికారులు చెబుతున్నారని కొందరు తెలిపారు. సూర్యఘర్ పథకంలో దళితుల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందిస్తామని చెబుతూ, సోలార్ కనెక్షన్లు తీసుకోకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అధికారులు బెదిరిస్తున్నారని దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్ల దాటిన పిల్లల పేర్లు కూడా రేషన్ కార్డులలో కలపటం లేదని, జనన ధ్రువీకరణ పత్రాల కోసం రూ.వేలు ఖర్చు పెట్టాల్సి వస్తోందని అన్నారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ పాదయాత్రలో అనేక హామీలిచ్చినా ఆ తర్వాత ఇటు రాలేదని, హామీలనూ పట్టించుకోవడం లేదని చెప్పారు.

ఈ సందర్భంగా బాబూరావుతోపాటు నాయకులు ఎం.రవి, ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ రాజధాని అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ దక్కాలన్నారు. పేదలు, బలహీనవర్గాలు, కూలీలు, రైతులు, కౌలు రైతులు.. అందరి సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు. విభజన చట్ట ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, రాజధాని నిర్మాణానికి రూ.50 వేల కోట్లు అవసరం కాగా కేంద్రం తాజా బడ్జెట్‌లో నిధులేమీ కేటాయించలేదని, ప్రపంచ బ్యాంకు, హడ్కో తదితర సంస్థల నుండి రుణాలతో సరిపెడుతోందని విమర్శించారు. రాజధానికి అప్పుల కోసం ప్రపంచ బ్యాంకు, ఇతర సంస్థలు పెట్టే షరతులు ఏమిటి? భవిష్యత్తులో ఈ అప్పులు ఎవరు చెల్లించాలి? రాజధాని ప్రజలపై భవిష్యత్తులో భారాలు ఏమి పడతాయి? ఇలా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని, వాటికి పారదర్శకంగా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులపై ఆధారపడకుండా కేంద్రం నుంచి గ్రాంట్లు పొందాలన్నారు. అప్పుల రాజధాని వద్దని, ప్రజా రాజధాని కావాలని అన్నారు. గతసారి రాజధాని శంకుస్థాపనకు వచ్చిన మోడి చెంబుడు నీరు, గుప్పెడు మట్టితో సరిపెట్టారని, మరోసారి ఆయన్ను ఆహ్వానిస్తున్న నేపథ్యంలో ఇప్పుడైనా కేంద్రం నుండి నిధులు రాబట్టాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మోడీ భజన ఆపి.. రాష్ట్ర ప్రజల తరపున రాజధాని నిధులకై కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. గతంలోని వైసిపి ప్రభుత్వం రాజధానిని ముక్కలు చేసి నిర్వీర్యం చేసిందని, కేంద్రంలోని మోడీ, బిజెపి ప్రభుత్వం రాజధానితో సంబంధం లేదని ప్రేక్షకపాత్ర వహించి, రాజధాని విచ్ఛిన్నానికి తోడ్పడ్డారని దుయ్యబట్టారు. ఇప్పుడైనా తమ వైఖరి మార్చుకుని నిధులు ఇవ్వాలన్నారు. రాజధానిలోని ప్రజలకు, సిఆర్‌డిఎ పరిధిలోని యువతకు ఉపాధి చూపాలని, ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు, పనులు కోల్పోయిన కూలీలు, పేదలు,

రైతులకు ఉపాధి చూపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రైతుల రిటన్బుల్ ప్లాట్‌లకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. నాలుగువేల మందికి పైగా కార్మికులకు రద్దు చేసిన రాజధాని పింఛను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాజధానిలో బడా కంపెనీలకు స్థలాలు కేటాయింపు, స్థలాల అమ్మకంపై దృష్టి కాకుండా, రాజధానిలోని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయింపు, స్వయం ఉపాధి కోసం, వ్యాపారాలకు కావలసిన స్థలాలు రుణాలు మంజూరుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉచిత విద్య, వైద్యం హామీలు అమలు చేయాలన్నారు. ఉపాధిపై సర్వేలు జరుగుతున్నా నిర్దిష్ట చర్యలు లేవని చెప్పారు. భూ సమీకరణ చట్ట ప్రకారం రాజధాని ప్రజలకు ఇచ్చిన చట్టబద్ధమైన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులకు అధికారులకు విజ్ఞప్తులు చేస్తామని, స్పందించకపోతే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశరావు, రాజముని, జి.నాగేశ్వరరావు, ఎం ప్రసన్నకుమార్, కె.నాగేశ్వరరావు, డి.గణేష్, కె.వీరయ్య, ఎమ్మెల మరియా దాసు, కె.సురేష్‌బాబు పాల్గొన్నారు.

## మానవ సంబంధాల బలోపేతానికి సోషల్ వర్క్ దోహదం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచీకరణ నేపథ్యంలో కనుమరుగవుతున్న మానవ సంబంధాల విలువలను తిరిగి వాటిని పునర్ నేర్పించడంలో సోషల్ వర్క్ బాధ్యత కీలకంగా ఉందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ సోషల్ వర్క్ విభాగం లో మంగళవారం ప్రపంచ సోషల్ వర్క్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య యం.త్రిమూర్తి రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ కుమార్ మాట్లాడితూ మానవ సంబంధాలను సామాజిక బాధ్యతగా సమాజ అభివద్ధిలో భాగం చేయాలని సూచించారు. సోషల్ వర్కర్ల విధులను వివరించారు. మరో వక్తగా పాల్గొన్న డాక్టర్ ఎస్ .ఎ. రెహమాన్ సాహెబ్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని మానవ సేవకు కేవలం సోషల్ వర్క్ విద్యను అభ్యసించిన వారు మాత్రమే తప్పకుండా పాటిస్తారని పేర్కొన్నారు. మాజీ విభాగాధిపతి ఆచార్య వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక బాధ్యతలను నిర్వహించడంలో సోషల్ వర్క్ విద్యార్థులు ఎప్పుడు ముందుంటారని వివరించారు. ఆచార్య ఆర్ సరస్వతి రాజు అయ్యర్ మాట్లాడుతూ విద్యాభిషేక అంశాలలో విలువలు పరంగా వినూత్న ఆలోచనలకు అనుగుణంగా సోషల్ వర్క్ విభాగం కార్యక్రమాలు చేపడుతూనే ఉందని అన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎం. త్రిమూర్తి రావు 2025 సోషల్ వర్క్ డే థీమ్ స్ట్రెంథెనింగ్ ఇంటర్నేషనల్ సాలిడారిటీ ఫర్ ఎన్డూరింగ్ వెల్బీయింగ్ యొక్క లక్ష్యాలను, ఆశయాలను వివరించారు. ఆచార్య ధనలక్ష్మి మాట్లాడుతూ సోషల్ వర్క్ విద్యార్థులు విద్యా విధానంలో భాగంగా విశ్వవిద్యాలయం వెలుపల కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుండటం అభినందనీయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ పి. రాజకుమార్, డాక్టర్ యస్. రాజశేఖర్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**ప్రజాశక్తి - మాచర్ల :** ఎటువంటి కారణాలూ లేకుండా తొలిగించిన పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మాచర్ల మున్సిపల్ శానిటేషన్ కార్మికుల యూనియన్ నాయకులు పోలేపల్లి అబ్రహం లింకన్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గత రెండు నెలలుగా కార్మికులను తొలగిస్తున్నారని, వారిని మళ్లీ పనిలోనికి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ఎన్.రంగస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు మరియబాబు, ఎమ్మెస్‌ఎఫ్ నాయకులు ఎం.హరీష్, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండాల సైదులు, సిపిఐ జెట్టిపాలెం కార్యదర్శి డేరంగుల శ్రీనివాసరావు, సిటియు నాయకులు జి.సాంబశివరావు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వల్లెపు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. నరసరావుపేట పట్టణం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో విశ్రాంత ఉద్యోగులు మంగళవారం సమావేశమయ్యారు. లక్ష్మయ్య మాట్లాడుతూ 2023 జులై పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. కమిషన్ ఏర్పాటు చేస ఐఆర్ ప్రకటించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఆర్, పీఆర్సీ బకాయిలు చెల్లించాలన్నారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో సొమ్ము తీసుకోకుండానే చాలామంది మరణిస్తున్నారని తెలిపారు. గత పీఆర్సీలో తగ్గించిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్లు పూర్వ పద్ధతిలో 70 ఏళ్ల వయసుకు 10 శాతం, 75 ఏళ్లకు 15 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఇహెచ్ఎస్ కార్డుపై వైద్యం చేయలేమని హాస్పిటల్స్ యాజమాన్యాలు చెబుతున్న నేపథ్యంలో మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానంలో కొందరు చికిత్స పొందుతున్నారని, ఆర్థిక వెసులుబాటు లేని అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇహెచ్ఎస్ కార్డు ద్వారా నగదు రహిత వైద్య సేవలు అందించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు వల్లెపు లక్ష్మయ్య

## మహిళల భద్రత కోసం శక్తి యాప్

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :** ప్రతి మహిళ తమ చారవాణిలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆపత్కాల సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలని అదనపు ఎస్.పి జెవి సంతోష్ అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని ఎన్.ఎస్.పి కాలనీ పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో బాలికలకు శక్తి యాప్ గురించి వివరించారు. వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారించేందుకు ఉపయోగపడుతుందన్నారు. మహిళలు, గహిణులు విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయ పొందాలని సూచించారు. ఆపత్కాల సమయంలో ఎస్ఒఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీసుస్టేషన్‌కు, డయల్ 112 నెంబర్‌కు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పిస్తారని చెప్పారు. మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ ఫిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు.

## తపాలా కార్యాలయానికి 22న శంకుస్థాపన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ప్రధాన తపాలా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి 22న కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేస్తామని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి తెలిపారు. సత్తెనపల్లి తపాలా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పోస్టల్ శాఖకు చెందిన 48 సెంట్ల స్థలంలో రూ.2.60 కోట్లతో తపాలా కార్యాలయ నూతన భవనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు నిర్మాణ స్థళాన్ని పోస్ట్ మాస్టర్ జనరల్ డియస్‌విఆర్ మూర్తి, పి.వెంకటస్వామి పరిశీలించారు.

## ఎన్నికల ప్రక్రియపై పార్టీల నుండి సలహాలు

**ప్రజాశక్తి-గుంటూరు**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరించటానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెల సమావేశం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా నాగలక్ష్మీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు రూపొందించటాన్ని మరింతగా మెరుగుపర్చాలన్న ఉద్దేశ్యంతో జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెల సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రతినెల మొదటి వారం పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో రాజకీయ పార్టీలు తెలిపిన అంశాలు, సూచనలు, సలహాలను జిల్లా స్థాయిలో పరిష్కరించే వాటిని వెంటనే పరిష్కరించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలోను, పాలసీలకు సంబంధించిన అంశాలపై చర్యలకు ఎన్నికల సంఘానికి పంపించటం జరుగుతుందన్నారు. ఓటరు కార్డులకు డోర్ నెంబర్లు సక్రమంగా ఉండేలా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎస్ఎస్ఆర్‌కు ముందుగానే పైలైట్‌గా పట్టణాల్లో ఒక పోలింగ్ బూత్‌లో ఓటర్లు డోర్ టూ డోర్ వెరిఫికేషన్ చేసి ఒకే కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా పరిశీలన చేయాలన్నారు. ఓటరు కార్డు ఆధార్ కార్డుకు అనుసంధానం అంశంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. సమావేశంలో డిఆర్ఒ ఎన్.ఎస్.కే.ఖాజావలి, ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, లక్ష్మీ కుమారి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఆప్, బిఎస్‌పి, బిజెపి, కాంగ్రెస్, టిడిపి, జనసేన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

## 105 రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

**ప్రజాశక్తి- తాడేపల్లి**

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం తాడేపల్లి ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 105 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎన్ సుబ్బారావు, కే జి కే మూర్తి, ఎం గురవయ్య, కె హగ్గయ్య, కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కొర్రపాటి ఆదినారాయణ, బి అంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ చర్చల ద్వారా కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిం చాలని కోరారు. అందుకు ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తి జోక్యం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసు కుం టుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, టి దుర్గ భవాని, సారమ్మ, పి బుజ్జి, రమణ, లక్ష్మి, డి రమణ, కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి ఆత్మహత్య

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల** : గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గుత్తికొండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గుత్తికొండ గ్రామానికి చెందిన పరిటాల పోతురాజు (60) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో పాటు మతి స్థిమితం సక్రంగా లేకపోవడం వలన సోమవారం రాత్రి గడ్డి ముందు తన ఇంట్లోనే తాగాడని, గమనించిన భార్య అనుమాయమ్మ వెంటనే పిడుగురాళ్ల పట్నంలోని ప్రైవేట్ వైద్యశాలలో ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం గుంటూరు జిజిహెచ్‌లో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుమారుడు పరిటాల రామలింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ పేర్కొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు

**ప్రజాశక్తి - తెనాలి** : వ్యక్తి అదశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం అంగలకుదురు గ్రామానికి చెందిన 56 ఏళ్ల తిరుమల శెట్టి వీరరాఘవయ్య ఏలూరులో కొబ్బరికాయల పనికి వెళుతుంటాడు. ఈ క్రమంలో ఈ నెల 8వ తేదీన ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులకు కూడా ఎలాంటి సమాచారం లేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ సిహెచ్ ప్రతాప్‌కుమార్ తెలిపారు.

---

**IN THE COURT OF XVI ASSISTANT JUDGE, CITY CIVIL COURT, AT :: CHENNI**
**I.A.NO. 2 OF 2023**
**IN**
**OS.NO.3821 OF 2011**

**KEYARAMA HOTELS PVT. LTD.,**
Rep by its Director
....Petitioner/Plaintiff
-vs-
**Mrs.Zakirunnisa Begum** (R6)
W/o. Azizul Rahaman Khan D.No. 4-20-45/A, 4th Line Siddartha Nagar, Guntur-522 007. Andhra Pradesh.

**NOTICE**

Please take notice that the above case is posted on 05.04.2025 before the Hon'ble XVI Assistant Judge, City Civil Court, Chennai for your appearance, Kindly attend the above said Court on **05.04.2025** at **10:30** A.M. before the above said Hon'ble Court. Failing which the matter will be heard in your absence and you will be set exparte.

**S.SUNDARESAN**
ADVOCATE
COUNSEL FOR PETITIONER/ PLAINTIFF

---

**IN THE COURT OF THE HONOURABLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT HYDERABAD.**
**O.S. No. 2976 of 2023**

Between:
M/s. Hyderabad Eye Institute
[Operating trust of L.V. Prasad Eye Institute]
Kallam Anji Reddy Campus
L.V. Prasad Marg, Banjara Hills, Hyd.
Rep. by its Network Associate Director HR
Sri Nellorie Chaitanya
...Plaintiff
AND
Shri Aardaveeti Venkat Rao
Son of Sri A. Anjaneyulu
R/o GURAVAYAPALEM
H. No.9-29, Narasaraopeta Mandal,
Guntur District 522601
...Defendant

To,
Shri Aardaveeti Venkat Rao Cell : 9550526934
Son of Sri A. Anjaneyulu R/o GURAVAYAPALEM
H. No.9-29, Narasaraopeta Mandal, Guntur Dist.

Whereas the Plaintiff filed the above suit O.S.No. 2976 of 2023 on the file of The Honourable XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad for recovery of mis-appropriated amount and 12% interest and legal charges of Rs.2,97,795-20 ps with 12% interest from the date due viz 21-7-2019 and till date of realisation for illegally retaining amounts collected for the Hyderabad Eye Institute at Lions Peruri Venkateswarlu and Kasiratnamma Eye Centre Aakiveedu. Further summons and Register Post sent by the Honourable Court and by the Plaintiff returned un-served

The Honourable XXI J.C.J, City Civil Court, Hyderabad ordered notice by publication in Prajasakthi newspaper to you and the case is posted to **23-04-2025** at 1**0-30**A.M. for your appearance and counter in court.

Take notice that in default of your appearance and to file counter either in person or through yourcounsel by above said date the case will be heard and determined in your absence.

Date: 17.03.2025

By Order of the Court
**Sd/- G. Sudha**
Counsel for Plaintiff
H.No. 10-3-16/2, Humayan Nagar,
Hyderabad-50028 Cell: 9985804288
E mail: sudhaghatrazu@gmail.com

---

**నోటీసు**

**మహారాజశ్రీ XIth అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, తెనాలి కోర్టులో**
**MVOP No. 7/2022**

బిట్వీన్ :
ఆళ్ళమూడి నాగరాజు .... పిటీషనర్
ఎదిరి
తుమ్మల బసవేశ్వరమ్మ మరియు వగైరాలు
.... రెస్పాండెంట్స్

**To,**
**R3 :** గొర్రుమచ్చు శ్రీనివాసరావు, తండ్రి రాజారావు, నివాసం : అంబేద్కర్‌నగర్, కొల్లూరు గ్రామం మరియు మండలం.
(Driver of Auto bearing No. AP07 TE2291)

పై నెంబరు MVOP పిటీషన్‌లో R3 అయిన మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.11-4-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 11-4-2025

**ఆలూరి నాంచారయ్య,**
**కొమ్మూరి మేరిగ్రేస్**
**పిటీషనర్ తరపు అడ్వకేట్స్, తెనాలి.**
**సెల్ : 9502333900**

---

**NOTICE**
**IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: MANGALAGIRI**
**E.A NO.31/2023 IN E.P NO.26/2020 IN O.S NO.218/2017 AND E.A.NO.54/2023 IN E.P.NO. 26/2020 IN O.S.NO.218/2017**

Between :
Chennupati Venkata Rao
....Petitioner/D.Hr
And
Konanki Pulla Rao
.... Respondent/J.Dr

To,
Konanki Pulla Rao, S/o.Kotaiah, Ponnekallu( Vil), Tadikonda(Md), Guntur Dist.

పై నెంబర్లు ఇ.ఎ.నెం.31/2023 ప్రాపర్టీ డెలివరీ ఆఫ్ దావా షెడ్యూలు ఆస్తి మరియు ఇ.ఎ. నెం.54/2023 బ్రేక్ ఓపెన్ ది కీ ఆఫ్ దావా షెడ్యూలు ఆస్తి పిటీషనులలో రెస్పాండెంటు/ జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.04-04-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షంగా శ్రీ కోర్టు వారిచే విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది.04-04-2025

**యస్.నిర్మల్ బాబు,**
**పిటీషనరు/డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్,**
**గుంటూరు, సెల్: 93941 07602**

---

## మేడికొండూరు గ్రామపంచాయితి కార్యాలయము

### టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలము, మేడికొండూరు గ్రామపంచాయితికి 2025-2026 సం॥ నకు గాను ప్రజారోగ్య సామానులు, P.W.S సామానులు, ఎలెక్ట్రికల్ సామానులు, స్టేషనరీ సామానులు బోరుపంపు సామానులు పారిశుధ్య సిబ్బంది కి యూనిఫాం, వగైరా సరఫరా చేయుటకు గాను సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు గ్రామపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే ది : 24-03-2025 వ తేదీ ఉదయము 11:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 3:00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును . టెండర్లు దాఖలు చేయువారు ధరావత్తు రూ 200/- ప్రతి సామానులుకు గాను చెల్లించవలయును . ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

**(సం॥) జి.నాగ సురేష్**
**పంచాయితి కార్యదర్శి**
**మేడికొండూరు గ్రామపంచాయతి.**

---

## డోకిపర్రు గ్రామపంచాయితి కార్యాలయము

### టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలము, డోకిపర్రు గ్రామపంచాయితికి 2025-2026 సం॥ నకు గాను ప్రజారోగ్య సామానులు, P.W.S సామానులు, ఎలెక్ట్రికల్ సామానులు, స్టేషనరీ సామానులు బోరుపంపు సామానులు పారిశుధ్య సిబ్బంది కి యూనిఫాం, వగైరా సరఫరా చేయుటకు గాను సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు గ్రామపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే ది : 24-03-2025 వ తేదీ ఉదయము 11:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 3:00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును . టెండర్లు దాఖలు చేయువారు ధరావత్తు రూ 200/- ప్రతి సామానులుకు గాను చెల్లించవలయును . ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

**(సం॥) పి.శ్రీనివాసరావు**
**పంచాయితి కార్యదర్శి**
**డోకిపర్రు గ్రామపంచాయతి.**

---

## గ్రామ పంచాయితీ కార్యాలయం, శేకూరు

### టెండరు నోటీసు

**ఆర్ ఓ సి నెం:05/2024** **తేదీ :18/03/2025.**

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది నుదహరించిన సేవలు చేయుటకు గాను, మరియు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025 - 2026 ఆర్థిక సంవత్సరమునకు సప్లై చేయుటకు గాను, సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లును ది. 24/03/2025వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని,అందజేయవలసినదిగా కోరడమైనది. సకాలంలో రాని టెండర్లు , ధరావత్తులేని టెండర్లు స్వీకరించబడవు . ఇతర వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకోవచును.

**షెడ్యూలు**

| వ.నెం. | 2025-26 సం॥నకు చేయవలసిన పనుల వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1) | 2025 - 2026 వ సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట. | రూ.100.00 |
| 2) | 2025 - 2026 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన ఎలక్ట్రికల్ సామాన్లు సరఫరా చేయుట. | రూ. 100.00 |
| 3) | 2025 - 2026 వ సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన పి డబ్లియు ఎస్ సామాన్లు సరఫరా చేయుట. | రూ. 100.00 |
| 4) | 2025 - 2026 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట. | రూ. 100.00 |
| 5) | టెండర్ పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు స్వీపర్లుగా పని చేయుటకు మొత్తం ఖాళీలు -05. | రూ. 50.00 (ఒక్కో పోస్టు.) |
| 6) | టెండర్ పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఖాళీలు మొత్తం - 1. | రూ. 50.00 |
| 7) | టెండరు పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు పంపు ఆపరేటరుగా పనిచేయుటకు మొత్తం ఖాళీలు - 2. | రూ. 50.00 (ఒక్కో పోస్టు.) |
| 8) | టెండర్ పద్ధతిపై ది. 01-04- 2025 నుండి 31-03-2026 వరకు డేటా ఎంట్రీ ఆపరేటరుగా పనిచేయుటకు మొత్తం ఖాళీలు - 1. | రూ. 50.00 |

**సం॥ బి.ప్రశాంతి**
**పంచాయితీ కార్యదర్శి,**
**గ్రామపంచాయితీ, శేకూరు**

---

**దావా నోటీసు**
**IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR**
**OS No: 778/ 2023**

Between:
State Bank Of India,Main Branch,Guntur, Rep.by it's Deputy Branch Manager
....Plaintiff
And
Kumbha Phani Bhushan ..... Defendant
To.
Kumbha Phani Bhushan,S/o. Kotaiah, R/o.Door No.18-80, Tadikonda (Vil & Md), Guntur Dt-522 236.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:24-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:24-03-2025

**ఆత్మకూరి ప్రదీప్ కుమార్,**
**వాది తరపు అడ్వకేట్,**
**సంపత్ నగర్, గుంటూరు.**

---

**NOTICE**
**IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR**
**I.A.No.747/2022 in O.S.No.558/2018**

Between:
Kancharla Malleswari.... Petitioner/Plaintiff
And
Mandalapu Venkateswarlu
..... Respondent/Defendant

To,
Mandalapu Venkateswarlu ,
S/o.Nagaiah,R/o. Door No.24-32-90,
Workers Colony, Ward No. 41,
Nallacheruvu, Guntur.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.08-04-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా శ్రీ కోర్టు వారిచే విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:08-04-2025

**దొడ్డాల కోటేశ్వరరావు,**
**పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,**
**గుంటూరు.**

రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

## భూములు కోల్పోతున్న రైతులతో జెసి సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రావిపాడు గ్రామ రైతులకు నష్ట పరిహారంపై పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే మంగళవారం నరసరావుపేట ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్డీవో కె.మధులత, జాతీయ రహదారి విస్తరణ అధికారులు, నరసరావుపేట మండలం, రావిపాడు గ్రామ జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జెసితోపాటు జాతీయ రహదారి విస్తరణ అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్ వేణు గోపాలరావు, మండల సర్వేయర్‌లు మాట్లాడారు. భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని చెప్పారు.

**రీసర్వే, పౌరసరఫరాలపై సమీక్ష**

భూముల రీ-సర్వే, సివిల్ సప్లయ్ సర్వీస్‌లపై నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి అధికారులతో జెసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సివిల్ సప్లయ్ సర్వీస్ సక్రమంగా లేని చోట వాటిని క్రమబద్ధీకరించి సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని వారు సంతృప్తి పడేలా సర్వేను పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎ.డి సర్వేయర్, డిఎస్ఒ, ఆర్డీవోలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, డిఐఎస్ఎస్, సర్వేయర్లు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ నిర్మాణానికి రూ.2.26 కోట్లు

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని వనికుంట గ్రామంలో మోడల్ స్కూల్ బాలికల వసతి గృహ నిర్మాణానికి సమగ్ర శిక్ష నిధులు రూ.2.26 కోట్లు మంజూరైనట్లు ఈఈ కె.వి.నాగజ్యోతి మంగళవారం తెలిపారు. ప్రస్తుతం మోడల్ స్కూల్ భవన నిర్మాణం జరిగే ప్రాంతంలో బాలికల వసతి గృహ నిర్మాణానికి అనువైన స్థలం కోసం అధికారులు మంగళవారం పరిశీలించారు. భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, తొమ్మిది నెలల కాలంలో వసతి గృహ నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నట్లు ఈఈ తెలిపారు. పరిశీలనలో డిఈఈ హరిబాబు, ప్రిన్సిపాల్ సునీల్ ఉన్నారు.

## సత్తెనపల్లి 'బార్' అధ్యక్ష పదవికి రెండు నామినేషన్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి బార్ అసోసియేషన్ 2025-26 కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా అధ్యక్ష పదవికి చిలకా చంద్రశేఖర్, గంగూరి అజయ్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రధాన ఎన్నికల అధికారి గుజ్జర్లపూడి మార్కురావు, సహాయ ఎన్నికల అధికారి యన్. ఆంజనేయులు మంగళవారం తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి చిన్నం మణిబాబు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, కార్యదర్శి పదవికి బయ్యవరపు నరసింహారావు, పి.హరిమణికంఠ, సబ్ కోర్టు కార్యదర్శి పదవికి షేక్ జాని భాజావలి, జొన్నలగడ్డ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ పదవికి గుజ్జర్లపూడి సురేష్‌బాబు, కోశాధికారి పదవికి బుర్రి సైదయ్య, జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవికి తవ్వ హరనాథ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవికి నిమ్మకాయల నాగులు, లైబ్రేరియన్ పదవికి ఉల్లం మధుబాబు, లేడీ రిప్రజెంటేటివ్ పదవికి మహంకాళి కోటేశ్వరమ్మ నామినేషన్లు దాఖలు చేసినట్లు వివరించారు.

సత్తెనపల్లి

మాచర్ల

# ధరలు, పన్నులు, బిల్లులతో జనం సతమతం

- ప్రజాచైతన్య యాత్ర బృందం దృష్టికి కోకొల్లలుగా సమస్యలు
- పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన, తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వివిధ రకాల ఛార్జీల పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య డిమాండ్ చేశారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రల్లో భాగంగా గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ సూపర్-6 పథకాలంటూ ఎన్నికలప్పుడు ఊదరగొట్టిన కూటమి అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు ఒకవైపు, ప్రభుత్వం మోపుతున్న అధికంగా వస్తున్న విద్యుత్ బిల్లులు మరోవైపు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని అన్నారు. అదాని స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మరిన్ని భారాలు వేసేందుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కెఎస్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు డి.విమల, పి.మహేష్, నాయకులు జె.రాజ్‌కుమార్, జి.రజని, డి.వెంకటేశ్వర్లు, సైదులు, సుధా, ఐ.అరుణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు సిపిఎం పలువార్డుల్లో పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబుకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 10, 11 వార్డుల్లో బోర్లు ఎండిపోయి, ప్రజలు నీటి సమస్యతో బాధ పడుతున్నారని, సిసి రోడ్డు దెబ్బతిన్నాయని, కిడ్స్ పాఠశాల రోడ్డు వెడల్పు చేయాలని, పనుల్లేక ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, కెసిపి ఫ్యాక్టరీ వెనుక వైపు బజారులో ముళ్ల చెట్లు పెరిగి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్నుల భారం అధికంగా ఉందని పేదలు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులునాయక్, నాయకులు బండ్ల మహేష్, వి.వెంకట్రావు, వై.సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్, బత్తుల మహేష్, జోతీష్ కుమార్, రాజు పాల్గొన్నారు.

**గతేడాదే కుళాయి.. పదేళ్ల పన్ను..!**

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మున్సిపాల్టీకి నీటి పన్ను చెల్లిస్తున్నా గొంతు తడుపుకోవడానికి మాత్రం రెండు మూడు కిలోమీటర్ల దూరంలోని ప్రైవేటు ప్లాంటుకెళ్లి డబ్బాలు కొనుక్కోవాల్సి వస్తోందని పట్టణంలోని 12వ వార్డు తూర్పుమాలపల్లెలోని కొత్తకాలనీ వాసులు వాపోతున్నారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రల్లో భాగంగా వార్డులో పర్యటించిన సిపిఎం బృందం ఎదుట ప్రజలు తమ సమస్యలను విన్నవించారు. తాగునీరు ప్రతిరోజూ కొనుక్కోవాల్సి

చిలకలూరిపేట

వస్తోందని, నీటి ఖర్చుతోపాటు వాటిని తెచ్చుకోవడానికి పెట్రోలుకూ ఖర్చవుతోందని వివరించారు. తాము నీటి కుళాయి కోసం 2014లో దరఖాస్తు చేసుకోగా గతేడాది (2024) వేశారని, బిల్లు మాత్రం 2014 నుండి చెల్లించాలంటూ నోటీసులు ఇచ్చారని వంజా సువార్త ఆవేదనకు గురయ్యారు. 2023లో స్థలం కొనుగోలు చేయగా ఖాళీ స్థలానికి పన్ను అంటూ రూ.16,872 వేశారని, అదేమని అడిగితే ఆ స్థలంలో ప్లాటును 2019లో వేశారని, అప్పటి నుండి పన్ను చెల్లించండంటూ ఫోన్‌కు మెసేజ్ పంపుతున్నారని ఇమ్మిడిశెట్టి కామాక్షి వాపోయారు. పైగా ఈ ప్రాంతంలో తాగునీరు, వీధిలైట్లు, డ్రెయినేజీ తదితర సదుపాయాలేమీ లేవని చెప్పారు. తెలగతోటి మంగలయ్య అని పశువుల పెంపకందారుడు మాట్లాడుతూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, 20-25 ఇళ్లకు ఒకే బోరు ఉందని, గేదెలకు బోరులో వచ్చే ఉప్పునీటినే పెట్టాల్సి వస్తోందని తెలిపారు. ఈ ప్రాంతం ఊరికి చివర ఉండడంతో మందుబాబులకు అడ్డాగా మారిందని, మద్యం తాగి సీసాలను పగలగొడుతున్నారని వివరించారు. ఇంటి పన్నులను చెల్లించలేకపోతున్నామని కొప్పుల చిన్నరాములు అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, ఎస్.బాబు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీరుపై మాలమహానాడు నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రంలో వేసిన వన్‌మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం నరసరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ విస్తాల జయరావు అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.జాన్‌పాల్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కలను ఆధారం చేసుకొని ఒకపక్క సరైన సమాచారం లేదని ప్రభుత్వం చెబుతూనే మరోపక్క జిల్లా యూనిట్‌గా చేస్తానన్న ప్రభుత్వం నేడు రాష్ట్ర యూనిట్‌గా చేస్తున్నామంటోందని విమర్శించారు. 15 శాతంగా ఉన్న రిజర్వేషన్ 25 శాతంగా పెంచడంతోపాటు ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలే తప్ప దళితుల మధ్య విభజన తేవొద్దని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఎవర్ని సంతృప్తి పర్చడానికి ప్రభుత్వం ఈ చర్యకు పూనుకుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో జి.బాల, కె.విజయ్, జి.ఏసురత్నం, కె.ఎర్రయ్య, పి.శ్యామ్ పాల్గొన్నారు.

## కోనేటి బ్రహ్మయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యద్దనపూడి : మనుషులంతా సమానమని నినదించడంతోపాటు జనం మధ్య ఐక్యతకు కృషి చేసి ఆ క్రమంలో కుల, మతోన్మాదుల చేతిలో హత్యకు గురైన ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కోనేటి బ్రహ్మయ్య 73వ వర్ధంతిని మండల కేంద్రమైన యద్దనపూడిలో మంగళవారం నిర్వహించారు. బ్రహ్మయ్య స్తూపం వద్ద సిపిఎం జెండాను సీనియర్ నాయకులు పోపూరి సుబ్బారావు ఎగురవేశారు. రజక కాలని, ఎస్సీ కాలనీ, తహశీల్దార్ కార్యాలయం సెంటర్‌లో జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్.ఆంజనేయులు, జె.శంకరరావు, కె.రోశయ్య, ఎ.సుబ్బారావు, ఎన్.కాళిదాసు, ఎన్.విజయలక్ష్మి, పి.అనంతరావమ్మ, పి.రవీంద్ర, బ్రహ్మయ్య కుటుంబీకులు పాల్గొన్నారు.

సిపిఎం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

# బాలల సంరక్షణకు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో బాలల సంరక్షణ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసి సత్ఫలితాలు సాధించేలా సంబంధిత శాఖల అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్‌జగన్నాథ్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల రక్షణ చర్యలు సక్రమంగా అమలు కోసం ప్రతి గ్రామ, వార్డు స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీలు వారి పరిధిలోని బాల, బాలికల రక్షణ, పునరావాసం, విద్యా, వైద్యం తదితర అంశాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో సక్రమంగా పౌష్టికాహారం అందించేలా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయట బాలలను వెంటనే పాఠశాలలో చేర్పించాలని, కౌమార బాలలు పాఠశాల నుంచి డ్రాపౌట్స్ కాకుండా నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని, అర్హత ఉన్న బాలలకు స్కిల్ డెవల్మేంట్ శాఖ ద్వారా నైపుణ్యాలపై శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ యం.ఉమాదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మీ, డిఇఒ సి.వి.రేణుక, కార్మికశాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్నం బజారులో త్వరలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం హిమని సెంటర్, పట్నంబజారు, లాలాపేట, పూలమార్కెట్ సెంటర్, కన్యకాపరమేశ్వరి దేవాలయం ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హిమని సెటర్ నుండి చాకలిగుంట వరకూ వ్యాపారులు డ్రైన్లు పూర్తి స్థాయిలో ఆక్రమణలు చేసుకోవడం వర్షాలు వచ్చినప్పుడు ఆ ప్రాంతం ముంపునకు గురవుతుందని అన్నారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం తొలగిస్తుందని స్పష్టం చేశారు. వ్యాపారులు వ్యర్థాలను డ్రైన్‌లో వేస్తున్నారని, అటువంటి వారిపై భారీగా అపరాధ రుసుం విధిస్తామన్నారు. త్వరలో పట్నంబజార్‌లో డ్రైన్ల ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. బృందావన్ అపార్ట్మెంట్ వద్ద డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, చాకలిగుంట రోడ్ 100 అడుగులకు విస్తరణ చేసిన తర్వాత జరిగిన ఆక్రమణల తొలగింపు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గాంధీ పార్క్ దగ్గరలోని పబ్లిక్ టాయ్‌లెట్స్‌ని పరిశీలించి, అధికంగా రుసుం వసూలు చేస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయ్‌లెట్స్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, నిర్వహకులు సరి చేసుకోకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం చుట్టగుంట వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, ఫ్లోరింగ్ మరమ్మతులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కార్పొరేటర్లు సంకూరి శ్రీనివాసరావు, వేముల జ్యోతి పద్మజ, డిఈఈ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలు తొలగింపు..**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారీ వెంబడి వ్యర్థాలను తొలగించే కార్మికులు తప్పనిసరిగా రేడియం జాకెట్స్, గ్లౌజులు ధరించి విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కమిషనర్ ఆదేశాల మేరకు బయాలజిస్ట్ రామారావు నేతత్వంలో కాకాని జంక్షన్ నుండి బుడంపాడు జంక్షన్ వరకు కార్మికులు జాతీయ రహదారి వెంబడి ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లు, అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

# విశాఖ డెయిరీపై విచారణ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖ డెయిరీపై విచారణను వేగవంతం చేయాలని పాల రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం శాసనసభ కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూకి కుంచనపల్లిలోని ఆయన గెస్ట్‌హౌస్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి పాల రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు బి.రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తదితరులు మాట్లాడుతూ పాల రైతులకు తగ్గించిన ధరను తిరిగి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అన్యాక్రాంతమైన ఆస్తులను ప్రభుత్వమే వెనక్కి తీసుకొని, డెయిరీని మళ్లీ సహకార రంగంలోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ 'పాల రైతులను ఆదుకోవటానికి అన్ని విధాలా సహకరిస్తామని, విశాఖ డెయిరీ వ్యవహారంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుంది' అని హామీ ఇచ్చారు. పాల రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తమటాపు పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కాలనీవాలసు నుండి సమస్యలు తెలుసుకుంటున్న ఈమని అప్పారావు

# మురుగు సమస్యతో రోగాలపాలు

**సిపిఎం నాయకులకు సమస్యలు వివరించిన ఎస్సీ కాలనీవాసులు**

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాజ గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఎస్టీ కాలనీలో దళితవాడ నుండి వచ్చే మెయిన్ రోడ్ లో ఉన్న పెద్దకాలువను తీయటం లేదని, కాలువలో మురుగు విపరీతంగా పెరుకుపోయిందని అందువల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు బారిన పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంచాయతీగా ఉన్నప్పుడు దోమల మందును ఫాగింగ్ చేసే వారని ఎంటిఎంసిలో కలిపిన తర్వాత దోమల మందు ఇంతవరకు కొట్టలేదని తెలిపారు. రోడ్డు చివర్లో కరెంటు స్తంభం వేసి లైట్ బిగించాలని కోరారు. ఎస్టి కాలనీకి మంచినీటిని ఒక టైంలో ఇవ్వడం లేదని వారి ఇష్టం వచ్చిన టైములో వాటర్ వదులుతున్నారని, ఒక టైంకి మంచినీరు రాకపోవడం వల్ల ఏ టైం కి వస్తుందోనని ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుందని పనులకు వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగులకు రూ. 1500 ఇస్తామని వాగ్దానం చేసిందని అవి అంతవరకు మాకు అందలేదని తెలియజేశారు. చదువుకున్న విద్యార్థులకు 1,2 లక్షల రూపాయలు ఫీజులు కట్టాల్సిన పరిస్థితి వస్తుందని ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ కట్టలేదని ఫీజు కట్టకపోతే కాలేజీ యాజమాన్యాలు ఊరుకోవటం లేదని తెలిపారు . కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, మంగళగిరి రూరల్ మండల కార్యదర్శి యు .దుర్గారావు సిపిఎం పార్టీ కాజా నాయకులు గాదె గోపాల్ రెడ్డి , సింహాద్రి కోటిరెడ్డి పాల్గొన్నారు.

**పెదనందిపాడు:** పెదనందిపాడు మండలంలోని రాజుపాలెం, పాలపర్రు గ్రామాలలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలను నిర్వహించారు. రాజుపాలెంలో ఉపాధి హామీ కార్మికులకు ఆరు వారాల నుంచి వేతనాలు అందలేదని వారు సిపిఎం బృందం దష్టికి తీసుకువచ్చారు. పాలపర్రు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని కాలనీవాసులు తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు వేయాలని ముస్లిం కాలనీవాసులు తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి రమేష్‌బాబు, కె వెంకటశివరావు ప్రసంగించారు. **దుగ్గిరాల :**స్థానిక గణేష్ పురంలో ప్రజా చైతన్య యాత్రలు భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, జి శ్రీనివాసరావు బి అమ్మిరెడ్డి తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు బృంద నాయకులకు తెలిపారు. ఉపాధి పనులు పూర్తిస్తాయిలో ఉండటం లేదని తెలిపారు. పనుల కోసం పల్నాడుజిల్లాల్లో పలుప్రాంతాలకు వెళుతున్నామని చెప్పారు.

ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

దుగ్గిరాలలో

# వర్గీకరణలో రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవడం హర్షణీయం

**మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్**

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్రాన్ని యూనిట్ తీసుకుంటూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక అరండల్‌పేటలో విలేకరుల సమావేశంలో మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాటం జరగుతుందని, వివిధ పార్టీలు, దళిత, బహుజన, ప్రజా సంఘాలు వర్గీకరణకు మద్దతు తెలిపాయన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వలన మధ్యలో కొంత అంతరాయం కలిగిందని, అయితే సుప్రీం కోర్టు తీర్పుతో వర్గీకరణ అమలుకు దేశ వ్యాప్తంగా ఆమోదం లభించిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పట్ల వైసిపి ఇంతవరకు తన వైఖరి ఏమిటో ఇంతవరకు చెప్పకపోవడం ఆపార్టీ దళిత వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మాదిగ జనసేవా సమితి అధ్యక్షులు చావలి బాలస్వామి, నాయకులు అత్తోట జోసెఫ్ కుమార్ పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులు

# నిధుల విడుదలకు నిబంధనలు అమలు

**సిఆర్‌డిఎ అధికారులతో ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యుల బృందం సమావేశం**

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలు, ప్రాజెక్టులో భాగంగా తొలి ఏడాది యాక్షన్ ప్లాన్ పై ప్రపంచ బ్యాంక్ ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృంద సభ్యులు సి ఆర్ డి ఎ, ఎడిసి అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. సి ఆర్ డి ఎ కమిషనర్ కె కన్నబాబు, అదనపు కమిషనర్లు జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, మల్లారపు నవీన్‌తో పాటు ఎడిసి అధికారులు రాజధాని అమరావతిలో చేపట్టిన పనులను, గత ఏడాదిలో ఆయా పనులలో సాధించిన పురోగతిని వివరించారు. రాజధాని అభివృద్ధి ప్రాజెక్టులో కీలకమైన అంశాలకు సంబంధించిన డిస్బర్స్‌మెంట్ కార్యక్రమం అమలులో పాటిస్తున్న కార్యకలాపాలను అధికారులు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందానికి వివరించారు. కమిషనర్ కె కన్నబాబు మాట్లాడుతూ, నిధుల మంజూరుకు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలను రాజధాని అమరావతి నిర్మాణంలోనూ, ప్రొక్యూర్ మెంట్, టెండరింగ్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి బృంద సభ్యులకు ఎలాంటి సందేహాలున్నా నివృతి చేస్తామన్నారు. అనంతరం అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ, అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. అమరావతి ప్రాంతవాసులు ఎప్పటికప్పుడు అధికారులకు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పరిష్కారం పొందేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందానికి అమరావతి ప్రాంతంలో అమలవుతున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల అమలు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేస్తున్న విధానం గురించి అధికారులు వివరించారు. అమరావతి ప్రాంతంలో అమలు చేస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు, అదే విధంగా నిర్మాణ కార్యకలాపాలు జరిగే చోట కార్మికుల భద్రతకు అమలు చేస్తున్న కార్యకలాపాలను గురించి బృంద సభ్యులకు వివరించారు. తొలి రోజు జరిగిన సమావేశాలలో రాజధాని అమరావతి నిర్మాణ కార్యాకలాపాలపై అధికారులు వివరించిన వివిధ అంశాలు కార్యాచరణ, ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాలు, ఫిర్యాదులు పరిష్కరిస్తున్న విధానంపై ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృంద సభ్యులు పూర్తి స్థాయిలో సంతప్తి వ్యక్తం చేశారు.

# ప్రకృతి వ్యవసాయ వార్షిక కార్యాచరణపై శిక్షణ

## పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

ప్రకతి వ్యవసాయ 2025 వార్షిక కార్యచరణ ప్రణాళిక లో పల్నాడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్న గ్రామాల్లోని రైతులు ఈ ప్రణాళికలో భాగ స్వామ్యం కావాలని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణం లో కార్యాలయంలో సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగు రాళ్ల, సబ్ డివిజన్లోని సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ జూమ్ ద్వారా సిబ్బందితో మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగంతో భూమి జీవం కోల్పోతుందని రసాయనక ఎరువుల ద్వారా పండించిన ఉత్పత్తులు ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో పరిస్థితిని అధికమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ విధానంలో రైతులు పంటల సాగు చేయాలన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటే పంట కూడా ఆరోగ్యంగా ఉంటుందని విస్తీర్ణం మొత్తం పిఎండిఎస్ 31 రకాల విత్తనాలను వారి పొలంలో సాగు చేసుకునే విధానంగా మార్చే దిశగా కృషి చేయాలన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ రాంచంద్రన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులు సాగు చేసే విధి విధానాలు, వరి, పత్తి మిరప, కంది, మొక్కజొన్న, కూరగాయల పంటలలో అంతర పంటలు సాగు చేయడం వల్ల ప్రధాన పంటకు కావాల్సిన సూక్ష్మ పోషకాలు వృద్ధి చెందుతాయన్నారు. అమల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యచరణ ప్రణాళికలో సిబ్బంది గ్రామాలలో రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం, పశువుల వివరాలను నమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రంలో ప్రకతి వ్యవసాయం చేస్తున్న వివరాలు ప్రదర్శించాలన్నారు. పల్నాడు జిల్లా అడిషనల్ డిపిఎం ప్రేమ్ రాజ్, స్టేట్ ఎన్ఎఫ్ఏలు మన్విత, లక్ష్మి, జిల్లా శిక్షకుడు సైదయ్య, ఎన్ఎఫ్ఏలు నందకుమార్, సౌజన్య,అప్పలరాజు, మేరీ, మాస్టర్ ట్రైనర్లు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అమలకుమారి

అటవీ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ సిఐ డి వెంకటేశ్వర్లు,

## సారా తయారీ ప్రదేశాలలో తనిఖీలు

**ప్రజాశక్తి-ఈపూరు**

ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి మండలంలో గిరిజన ప్రాంతాలకు ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతాలలో సారా తయారీ అనుమానిత ప్రదేశాలలో మంగళ వారం సిబ్బందితో ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు తెలిపారు. గండిగనుమల తండ, బోడిపాలెం తండ, బ్రిడ్జి తండ,ఎనిమీడి తండ వాసులకు సారా తయారీ, రవాణా, విక్రయించటం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో అడాప్షన్ అధికారులు కె శ్రీనివాసరావు,పి సురేష్, ఎన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి మురళి

## నీటి లభ్యతపై చర్చించిన అధికారి

**ప్రజాశక్తి నాదెండ్ల**

నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి కంది, శనగ పంటల మద్దతు ధర, మొక్కజొన్న, మిరప పంటలకు నీటి లభ్యతపై రైతులతో చర్చించారు. కంది, శనగ పంటలు వేసిన రైతులు అందరూ మద్దతు ధరకు అమ్ముకొనుటకు, కొనుగోలు కేంద్రంలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కంది మద్దతు ధర 7,550లు శనగ మద్దతు ధర 5,650లు గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఏ వి. శివకుమార్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరూ మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగం చేయాలని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించి పరీక్షలకి పంపాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అయి మురళి, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు, మస్తానమ్మ, మండల వ్యవసాయాధికారి ఏ.హరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి బి జీవన్‌నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.వేణుగోపాల్, బి.రామారావు, జిడిసిఎంఎస్ కొనుగోలు ఇంచార్జ్ ఎన్ రామారావు పాల్గొన్నారు.

### నిబంధనలు పాటించని పాఠశాల

## యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వినతి

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

వేసవి దృష్ట్యా విద్యార్థులు ఇబ్బందులు పడకూడదని కూటమి ప్రభుత్వం ఉదయం 8.45 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయా నియోజకవర్గాల్లోని మండల విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని గిరిజన సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. చంద్రకళకు గిరిజన సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోనో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు రెండు పూటల బడులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన డిఈఓ ఆయా నియోజకవర్గాల విద్యాశాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కెతావతు పాండు నాయక్ పాల్గొన్నారు.

## చదువుతో పాటు నృత్యంలోనూ రాణిస్తోన్న తన్నీరు వెన్నెల

వెన్నెలకు అభినందిస్తున్న ఎంపి లావు, ఎమ్మెల్యే జాలకంటి

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :**

పట్టణానికి చెందిన తన్నీరు వెన్నెల చదువుతో పాటు నృత్యంలో రాణిస్తూ పలువురు మన్ననలు పొందుతోంది. స్వాతంత్ర సమరయోధుడు వడ్డేఓబన్న విగ్రహావిష్కరణ సందర్భంగా స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వెన్నెల శాస్త్రీయ నత్యం చేసి పలువురి మన్ననలతో పాటు రూ. 5500లు బహుమతిని గెలుపొందింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నరసరావుపేటఎంపి లావు శ్రీకష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి , ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్ర టిడిపి నాయకులు, బిజెపి నేతలు ,కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొని వెన్నెలను అభినందించారు. తల్లి డాక్టర్ సాంబేలు శాంతి బాయి శిక్షణ పొందుతున్నట్లు చిన్నారి తెలిపింది. వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ సభ్యులు, హ్యూమన్ రైట్స్ సభ్యులు చిన్నారిని ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందచేశారు.

## ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిడిఎ శివకుమారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు తాము సాగు చేస్తున్న పంట పొలాలలో భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఎడిఎ శివకుమారి అన్నారు. రొంపిచర్ల మండలంలో వడ్లమూడివారిపాలెం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం నిర్వహించారు. రైతులకు “భూసార పరీక్షలు ఆధారంగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. శివకుమారి మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలని, కాంప్లెక్స్ ఎరువులు వాడకం తగ్గిస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని సూచించారు. వ్యవసాయశాఖ ఎడిఎ పి.మస్తానమ్మ మాట్లాడుతూ భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలు సేకరించాలని అన్నారు. మట్టి నమూనా కోసం చెట్టు నీడన, గట్టు పక్కన, ఎరువుల దిబ్బ పక్కన, నీటి వినియోగం పక్కన తీయకూడదన్నారు. మిగిలిన చోట్ల రాండమ్‌గా సేకరించాలని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ శాఖ అధికారిణి ఎ.శివ లలిత, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న డిడిఎ శివకుమారి

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి - మాచర్ల :**

2024-25 సంవత్సరంలో బి.సి. కార్పోరేషన్, ఇబిసి కార్పోరేషన్ (కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రహ్మణ, కాపు, బలిజ, తెలగ) ల లబ్ధిదారులకు బిసి కార్పోరేషన్ ద్వారా వివిధ పథకాలు ద్వారా సబ్సిడీ మంజూరు చేసేందుకు దరఖాస్తుల ద్వారా వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు సూచించారు. మంగళ వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయ, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారం, సేవలు, రవాణా విభాగము వంటి సెక్టార్లకు యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బీసీ కార్పోరేషన్ 33, ఇబిసి కార్పోరేషన్ 25 మొత్తం 58 యూనిట్లకు సిబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇబిసి కుల ధృవపత్రం కలిగిన ఓసిలు, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులాల ధృవ పత్రాలు కలిగి వుం డాలని, ఆదాయం పట్టణ ప్రాంతం వారు రూ. 1,03,000లు, గ్రామీణ వారు రూ. 81,000లుకు మించి ఉండరాదని, 21-60 మధ్య వయస్సు కలిగినవారు, తెల్లరేషన్ కార్డు, ఆదార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు కలిన వారు అర్హులని తెలిపారు.

వేణుబాబు, కమిషనర్

**ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్, కుట్టు మిషన్ పంపిణీ**

మహిళల స్వయం ఉపాధి కొరకు 280 మంది బీసీ, ఈడబ్ల్యూఎస్ కులాలకు చెందిన మహిళలలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేస్తారని కమిషనర్ వేణుబాబు తెలిపారు. 45, 60, 90 రోజుల ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వం సర్టిఫికెట్ అందిస్తుందని తెలిపారు. కుల, ఆదాయ, రేషన్ కార్డు, ఆదార్ కార్డు, పాస్‌పోర్టు ఫోటోతో ఈనెల 22వ తేదీలోపు సచివాలయాలలో పేర్లును ఆన్‌లైన్ చేసుకోవా లని కోరారు.

**చంద్రన్న స్వయం ఉపాధి**

బీసి, ఈడబ్ల్యూఎస్ కులాలకు చెందిన బిఫార్మసి, డి ఫార్మసీ పూర్తి చేసిన నిరుద్యోగులకు చంద్రన్న స్వయం ఉపాధి పథకం ద్వారా ఒక్కో యూనిట్‌కు రూ. 8 లక్షలు ఇస్తారనీ, అందులో 50 శాతం సబ్సిడీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. ఇందులో మూడు శ్లాబులు ఉన్నాయని, రూ.2లక్షలు, రూ.3లక్షలు, రూ.5లక్షలు రుణాలపై 50 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఆయా పథకాలకు అర్హులైన వారు ఈనెల 22 తేదీలోపు htpps://apob-mms.dev.nidhi.apcfss.in/ వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్ చేయించుకోవాలని, వారి పేర్లను AP-OBMMS వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని ప్రనర్ సూచించారు.

## చాగంటివారిపాలెంలో పొలం పిలుస్తోంది

**ప్రజాశక్తి-ముప్పాళ్ల**

మండల వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ మండలాధికారిణి ఎం.అరుణ మాట్లాడుతూ రైతులందరు గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవా లని 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందనీ దీని కొరకు ఆధార్, సర్వే నెంబర్,మొబైల్ ఫోన్ కావాలన్నారు. ఈనెల 31 వరకు మాత్రమే నాగార్జున సాగర్ సాగునీరు విడుదల అవుతుందనీ, రైతులు తమ పంటలకు నీటిని వినియోగించుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. పంట నమోదు చేయించుకున్న రైతులు తమ పంటను ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకోవాలంటేఉ రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష ఫలితాలు కార్డులు అందజేశారు. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడకంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు శైలజ, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ప్లాస్టిక్‌తో మున్సిపల్ చైర్మన్ పోలూరి, అధికారులు

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తే జరిమానా: మున్సిపల్ చైర్మన్ పోలూరి

**ప్రజాశక్తి - మాచర్ల :**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తే జరిమానా తప్పదని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు ఆధ్వర్యంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజా ఆధ్వర్యంలో పర్యావరణ అధికారులు, సిబ్బంది మంగళవారం పట్టణంలోని వివిధ దుఖానాల్లో తనిఖీ చేసి 45 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈమేరకు పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షాపింగ్ చేసేవారు ఇంటి వద్ద నుండి గుడ్డతో తయారు చేసిన క్యారీ బ్యాగ్ తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మరింత సమర్ధవంతంగా అన్నా క్యాంటీన్‌లు

### కమిషనర్ శ్రీహరిబాబు

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

పట్టణంలో అన్నా క్యాంటీన్లు మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు మరింత కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు అన్నారు.మంగళవారం పట్టణంలో అన్నా క్యాంటీన్లను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఎన్.ఆర్.టి. సెంటర్, పురుషోత్తమ పట్నం, గడియారం స్తంభం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహారం, వేడిగా, రుచికరంగా లభిస్తుందని వారు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడే అల్పాహారం తీసుకున్న కమిషనర్, ఆ తర్వాత ఆర్వో వాటర్ ప్లాంట్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మక క్యాంటీన్లు నిర్వహిస్తున్న తరుణంలో ఆకస్మిక తనిఖీలను అప్పుడప్పుడు చేపడుతుంటామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు పట్టణంలో ఉన్న మూడు క్యాంటీన్లను పరిశీలించామన్నారు.

విద్యార్థులతో దిలీప్ రాజా

## చిన్నారుల ప్రేమ మధురం

### సినీదర్శకుడు దిలీప్ రాజా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

చిన్నారుల మనసుల్లోని ప్రేమ వెలకట్టలేనిదని సినీ దర్శకుడు, మా- ఏపి వ్యవస్థాపకులు దిలీప్ రాజా అన్నారు. తనని ప్రత్యేకంగా కలిసేందుకు వచ్చిన వేమూరు ప్రైవేటు పాఠశాల విద్యార్థులను మంగళవారం ఆయన కలసి మాట్లాడారు. వందలమంది విద్యార్దులు తనతో సెల్ఫీలు తీసుకోడం ఆనందంగా ఉందన్నారు. తాను దర్శకత్వం వహించిన "అంబేద్కర్" వంద భాగాల సీరియల్ ద్వారా ప్రజాభిమానాలు పొందగలిగానన్నారు అంబేద్కర్ జీవితాన్ని తెరకెక్కించడం పూర్వజన్మ సుకృతమన్నారు. విద్యార్థులను తీసుకొచ్చిన టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పురపాలక సంఘ పరిధిలో పార్కుల వేళలు

**ప్రజాశక్తి తెనాలి :** పురపాలక సంఘ పరిధిలోని అన్ని పార్కులు సంద ర్శకుల కోసం అందుబాటులో ఉంచినట్లు మున్సిపల్ కమిషనర్ బి శేషన్న మంగళవారం తెలిపారు. ప్రతిరోజు ఉదయం ఐదు గంటల నుంచి 9:30 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 8 గంటల వరకు పార్కులు తెరిచే ఉంటాయన్నారు.

పంపిణీలో లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ బృందం

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి తెనాలి

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీలోని మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు, గ్లాసులు మంగళవారం పంపిణీ చేశారు. క్లబ్ వ్యవస్థాపకులు కె సుబ్రమణ్యాం మాట్లాడుతూ క్లబ్ సభ్యులు నంబూరు శ్రీకుమార్, వెంకట వరలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా కార్యక్రమం నిర్వ హించినట్లు చెప్పారు. క్లబ్ అధ్యక్షులు ఎన్ కష్ణమోహనరావు, ఎన్ శ్రీ కుమార్, పి వెంకటేశ్వరరావు, ఐ మల్లేశ్వరరావు, కె రమేష్కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, డి ప్రదీప్ చంద్ర, షేక్ జరీనాబేగం, జి ప్రమీల, షేక్ షాహినా విద్యార్థులు పాల్గొన్నారు.

మగ్గాల షెడ్ లో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

## మంత్రి వర్గ నిర్ణయంపై చేనేత కార్మికుల హర్షం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి రెండు రామ మందిరాల వద్ద చేనేత మగ్గాల షెడ్లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్లూవమ్ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తామని తీర్మానించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. గుంటూరు పార్లమెంట్ టీడీపీ పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కె. శ్రీనివాసరావు, తెలుగు మహిళా నాయకులు వి, ఆశాబాల మగ్గాల షెడ్లో ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేశారు. వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకొని, లోకేష్ చేనేత కార్మికుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ పద్మశాలి సాధికారిక సభ్యులు ఎన్. బాబురావు, వి. లక్ష్మయ్య, జె.వెంకట సుబ్బారావు, దేశం నాయకులు జి.దుర్గారావు, వి.మాధవ గౌడ, ఆర్. మురళి, టి.కృష్ణ, జి.రాఘవ, కె.పాల్గొన్నారు.

### సోషల్మీడియాలో లైంగిక వేధింపులపై ప్రజలకు

## కెఎల్యు విద్యార్థుల అవగాహన

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ప్రస్తుతం సమాజంలో చిన్నా పెద్దా తేడాలేకుండా సామాజిక మాధ్యమాల వినియోగం జీవితంలో భాగమయ్యా యని, కొంత మందికి సోషల్ మీడియాపై పూర్తిగా అవగాహన లేకపోవటంతో దీనిని చెడుగా వినియోగించటం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని కెఎల్యూనివర్శిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ అన్నారు. మంగళవారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు గ్రామంలో కెఎల్ యూనివర్శిటీ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి మహిళలు, చిన్నారులకు ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ సామాజిక మాధ్యమాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, అసభ్యకరమైన వాఖ్యలతో మెసేజ్లు చేయటం, వాటిని లీక్ చేస్తామని బెదిరించి డబ్బులు వసూలు చేయటం, లైంగిక వేధింపులకు గురి చేయటంతో ఎంతో మంది మానసికక్షోభకు గురవుతున్నారని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.జోనితిన్ వివరించారు. సమస్య ఎదురైతే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీనెంబర్ 1930కు కాల్చేసి ఫిర్యాదు చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్కోఆర్డినేటర్ సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థ సారధి, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్తిరుపతిరెడ్డి అభినందించారు

ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న కెఎల్యూ విద్యార్థులు

## చెత్తరహిత పట్టణాలుగా తీర్చిదిద్దుతాం : కమిషనర్

రోడ్డును శుభ్రం చేస్తున్న కమిషనర్, సిబ్బంది

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎంటిఎంసి పరిధిలో భాగమైన తాడేపల్లిని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎంటిఎం సి కమిషనర్ ఎస్ కే ఆలింబాష తెలిపారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని బైపాస్రోడ్డులో భాగమైన సిఎస్ఆర్ కళ్యాణ మండపం రోడ్డు, ఆశ్రమం రోడ్డు దగ్గర ప్రాంతాల్లో పరిస్థితి సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. పట్టణంలోని అన్ని శశివాలయాల పరిధి లో చెత్తను పూర్తిగా తొలగించడమే తమ ధ్యేయమని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కే శకుంతల, స్థానికులు వై ప్రసాద్, వై బాలకష్ణ, డి. సామ్ రెడ్డి, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, బి శివ రాజేష్ కుమార్ రెడ్డి, కె ప్రసాద్, సంపత్, అనిల్, రామారావు, డి.దాసు, కుసుమ, వెంకట రెడ్డి, నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంగళగిరిలో...

### స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం

ప్రజాశక్తి మంగళగిరి

స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణం 3వ వార్డులోని గండాలయ్యపేట, ఘాట్ రోడ్డు, కరెంట్ ఆఫీసు, వెంకటేశ్వరస్వామి గుడి సెంట్రల్లో మంగళవారం నిర్వహించారు. స్వచ్ఛ మంగళగిరిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్డు వెంబడి, పొదల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ను, మురుగుకాలువల్లోని వ్యర్థాలను తొలగించారు. పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె శకుంతల, సెక్రటరీ యం దివ్యకుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుస్మిత, శానిటరి ఇన్స్పెక్టర్ ఆర్ ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్ పాల్గొన్నారు.

## కుంచనపల్లిలో ఎల్ఓసి చెక్కు అందజేత

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసి చెక్కును టీడీపీ నాయకులు మంగళవారం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన జంపాల వెంకటేశ్వరరావు గుండె, ఊపితిత్తుల ఆపరేషన్కు సీఎం సహాయ నిధి నుంచి రూ 1.25లక్షలు మంజూరయ్యాయి. చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు సహృదయంతో బాధితుల కోసం

ఎల్ఓసి చెక్కును అందజేస్తున్న టిడిపి నాయకులు

నిధులు విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, పసుపులేటి అశోక్, కొవ్వూరి సురేష్, అందజేశారు.

## మంగళగిరి రోటరీ సేవలు అభినందనీయం : డీఎంహెచ్ఓ

వైద్య పరికరాలను అందజేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సికి మంగళవారం స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో వైద్య పరికరాలు, గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి, రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ అన్నే రత్నప్రభాకర్ హాజరయ్యారు. డాక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అన్నే రత్న ప్రభాకర్ వైద్య పరికరాలను హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూషకు అందజేశారు. అనంతరం డీఎంహెచ్ఓ మాట్లాడారు యూపీహెచ్సికి వైద్య పరికరాలతోపాటు ఇనుపర్యాకు, ట్యూబ్ లైట్లు, వాటర్ ట్యూబ్ అందజేయడం అభినందనీయమన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ జాతీయస్థాయిలో రాష్ట్రంలో ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందిన తొలి యూపీహెచ్సీగా తీసుకు రావడంలో డాక్టర్స్ అనూష కృషిని ఆమె అభినందించారు. అన్నె రత్న ప్రభాకర్ మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టికాహా రం, వైద్య పరికరాలు అందజేస్తున్న మంగళగిరి రోటరీని ఆయన అభినందించారు. కార్యక్రమంలో రోటరీ పబ్లిక్ ఇమేజ్ కో-చైర్ అనిల్ చక్రవర్తి రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ శరణ్య, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి అందే మురళి మోహన్, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, రోటరీ ఫాస్ట్ ప్రెసిడెంట్ అందే రేవంత్, మెంబర్షిప్ డైరెక్టర్ పూడత శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు జొన్నాదుల బిక్షారావు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఏవో సుధారాణి

## మార్క్ ఫెడ్ ద్వారా శనగల కొనుగోలు

### రూ.5,650 మద్దతు ధర

ప్రజాశక్తి, పెదనందిపాడు

మండలంలోని రైతు సేవ కేంద్రాల వద్ద శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ ను న్నట్లు మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి తెలి పారు. మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాకు రూ.5,650ల మద్దతు ధరతో కొనుగోలు చేస్తారని చెప్పారు. మంగళవారం కొప్పర్రు గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న సుధారాణి మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్లను తప్పని సరిగా చేయించుకోవాలని కోరారు. శనగ పండించిన రైతులు, రైతు సేవా కేంద్రాల వద్ద పంట కొనుగోలు నిమిత్తం ముందుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఖరీఫ్, రబీలలో రైతులకు సంబంధించిన సోషల్ ఆడిట్ డిస్ ప్లేలను రైతు సేవా కేంద్రాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## అర్హులందరికీ లోన్

ప్రజాశ క్తి - తాడేపల్లి

ఎస్సీ సామాజిక వర్గంలో అర్హులైన వారందరికీ లోన్లు ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. మంగళవారం తాడేపల్లి బైపాస్ రోడ్ లోని ఆమె కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు, ఇద్దరు ముఖ్య బాధ్యులతో సమావేశం నిర్వహించారు. పేదల అభ్యున్నతి కి కూటం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదలను ఆర్థికంగా పరిపుష్టి చేయడమే తమ లక్ష్యం అన్నారు. కార్పొరేషన్ మేనేజర్ కష్ణవేణి, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అరుణ కుమారి

## నీటి నివారణ పొదుపుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి ప్రత్తిపాడు:

పత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామ రైతులకు వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ అధిక నీటిపారుదల నివారణ, నీటి పొదుపు అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి అరుణ్కుమారి మాట్లాడుతూ బిందు తుంపర సేద్యం ద్వారా అధిక మొత్తంలో నీరు వృధా కాకుండా తగిన మోతాదులో మొక్కకు నీరు అందిస్తూ రైతుకు ఆదాయ మార్గంగా ఉంటుందన్నారు, భవిష్యత్ తరాలు నీటి ఎద్దడికి గురికాకుండా ఈ విధానాలు అనుసరించాలన్నారు. అధిక నీటిపారుదల పద్ధతులు నుంచి నీటి పొదుపు పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు వి.యేసురత్నం, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏరియా అధికారి కోటేశ్వరరావు, రివులిస్ ఇరిగేషన్ ఇండియా డిస్ట్రిక్ట్ మేనేజర్ సుధీర్,వాటర్ ఎయిడ్ ప్రతినిధులు వేణు, గౌస్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

## దూరవిద్య కోర్సుల దరఖాస్తుకు 31 వరకు గడువు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2025 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. న్యూఢిల్లీ, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్, డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) అనుమతి కలిగి యూజీ, పీజీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పీజీ ఆర్ట్స్ 11 కోర్సులు, యూజీ ఆర్ట్స్ 9 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, యూజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ 2 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. పీజీ సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బోటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంసీఏ తదితర 11 సైన్స్ కోర్సులలో ప్రవేశం పొందే అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. కోర్సుల కాలవ్యవధి, విద్యా అర్హతలు, ఫీజులు తదితర వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం www.anucde.info అధికారిక వెబ్‌సైట్ నుండి, మరియు ఫోన్ నంబర్స్ - 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చుని డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు

## ఆర్‌విఆర్‌లో సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

క్రీడాకారుల్ని పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపాల్

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ (మెన్) టోర్నమెంట్ ప్రారంభం అయ్యింది. క్రీడలు శారీరక, మానసిక శక్తితోపాటు, భారతదేశ కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేస్తాయని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె.మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. క్రీడాకారులకు కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులతో వీసీ, రిజిస్ట్రార్

## తైక్వాండోలో విజ్ఞాన్స్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు అస్మిత ఖేలో ఇండియా-తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు.మంగళవారం వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ తెనాలిలో నిర్వహించిన పోటీలలో తమ వర్సిటీకు చెందిన విద్యార్థులు 1 బంగారు, ఐదు రజత, ఐదు కాంస్య పతకాలు మొత్తం 11 పతకాలను కైవసం చేసుకున్నారని వెల్లడించారు. విద్యార్థులను అభినందించిన వారిలో వీసీతోపాటు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరక్టర్లు, విద్యార్థులు అభినందించారు.

## దక్షిణామూర్తికి రాజారామ్ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

దక్షిణామూర్తికి పురస్కారం అందచేస్తున్న అజిత, పెనుగొండ తదితరులు

స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో మంగళవారం పరుచూరి రాజారామ్ 85వ జయంతి సభ, సాహితీ సత్కారం సభ నిర్వహించారు. కార్యక్రమానికి అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పరుచూరి రాజారామ్ పాపులర్ సైన్స్ రచనలను ప్రజల వద్దకు తొలిసారిగా తీసుకొచ్చారన్నారు. అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం వైపు తన ప్రయాణాన్ని తీర్చిదిద్దిన రాజారామ్ చిరస్మరణీయుడు అన్నారు. యువతను ముందుకు నడిపిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. పాపులర్ సైన్స్‌కి సంబంధించి రాజారామ్ చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డార్టర్ పరుచూరి అజిత మాట్లాడుతూ రాజారామ్ అందించిన స్ఫూర్తితో ఇప్పటికీ 22 ఏళ్లుగా సాహిత్య పురస్కారం అందిస్తున్నామని, ఇలాంటి కృషి భవిష్యత్ లోనూ కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం రాజారామ్ సాహితీ పుర స్కారాన్ని దక్షిణా మూర్తికి అందచేశారు. కార్యక్ర మంలో అరసం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోసూరి రవి కుమార్, సిహెచ్. సింగారావు, శరత్ చంద్ర తది తరులు పాల్గొన్నారు.

# కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని పెన్షనర్లు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఇపిఎఫ్ కార్యాలయం వద్ద పెన్షనర్లు ధర్నాలో మాట్లాడుతున్న బాబుప్రసాద్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇపిఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బాబుప్రసాద్ డిమాండ్ చేశారు. ఇపిఎస్ 95 పెన్షనర్లు మంగళవారం స్థానిక కృష్ణనగర్‌లోని ఇపిఎఫ్ఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుప్రసాద్ మాట్లాడుతూ 2014లో మోడీ తాము అధికారంలోకి వస్తే ఇపిఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.3వేలు ఇస్తామని నమ్మబలికారని, కానీ పదేళ్లు అయినా ఇంత వరకూ పెంచనేలేదన్నారు. ఈ కాలంలో నిత్యావసరాలు, వైద్య ఖర్చులు, ఇతర అవసరాలు భారీగా పెరిగాయని, పెన్షనర్లకు వచ్చే వెయ్యి, రెండువేల రూపాయాలు ఏమాత్రం సరిపోవట్లేదన్నారు. పెన్షనర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కావున కనీస పెన్షన్ రూ.9వేలు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా హయ్యర్ పెన్షన్ అందరికీ ఎటువంటి అభ్యంతరాలు లేకుండా అమలు చేయాలని, ఇపిఎస్ 95 పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణంలో రాయితీలు కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం ఇపిఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. అధ్యక్షులు కె.శివశంకరరావు, నికల్సన్, వేముల దుర్గారావు, స్టీఫెన్, అబ్రహాం లింకన్, కె.భాస్కర్‌చంద్, మాగంటి యలమందయ్య, కె.దుర్గాప్రసాద్, పి.శివశంకర్, శిలువమ్మ, వెంకట విజయలక్ష్మి. పాల్గొన్నారు.

వాలీబాల్, క్యారమ్స్ పోటీల్లో

## హిందూ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో చైర్మన్, తదితరులు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాల బి.ఫార్మసీ, ఫార్మా.డి విద్యార్థులు కె.వి.ఎస్.ఆర్ సిద్దార్థ ఫార్మసీ కళాశాల మార్చి 12, 13 తేదీలలో నిర్వహించిన నేషనల్ స్కాప్స్ యుటోరియా అంతర కళాశాల పోటీలలో పాల్గొని, వాలీబాల్, క్యారమ్స్‌లో ప్రధమ స్థానం కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. మంగళవారం ఆయా పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధు సూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఫిజికల్‌డైరెక్టర్ లెఫ్టినెంట్ సి.హెచ్.అజిత్‌బాబు నగదు బహుమతి అందించి అభినందించారు.

## బిఎంఐతో నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ సునీల్ నందిపాటి

బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బిఐఎం)సాంకేతికత ఆధారంగా నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటు న్నాయని, అందుకు అనుగుణంగా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని రివిట్ అండ్ ఎల్‌సిఎ నిపుణులు డాక్టర్ సునీల్ నందిపాటి అన్నారు. మంగళవారం ఆర్‌విఆర్‌అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ' బిఐఎం - హ్యాండ్స్ ఆణ్ ట్రైనింగ్ యూసింగ్ ఆటో డెస్క్ రివిట్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. దేశంలో నిర్మాణ రంగం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని, డేటా అనాలిటిక్స్ ఆధారంగా భవన నిర్మాణ డిజైన్‌ను మెరుగుపరిచే అవకాశాలు విస్తరిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అతిపెద్ద ప్రాజెక్టులు బిఐఎం విధానాల ప్రకారమే రూపొందించాల్సి ఉందన్నారు. తక్కువ సమయం, తక్కువ వ్యయం, అధిక నాణ్యతతో నిర్మాణాలను వేగంగా పూర్తి చేయటంలో బిఐఎం సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుందని, ఇది సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ అవకాశాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని, సెక్రెటరీ డాక్టర్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిజెపిఎస్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేస్తున్న ఎఎన్‌యు ఇన్‌ఛార్జి వీసీ

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో వివిధ కోర్సులలో ప్రతిభ చూపి, ప్రధమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మంగళవారం ప్రతిభా పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కె.గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను పదును పెట్టుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ సభకు అధ్యక్షత వహించారు. సెక్రెటరీ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే అది వారికి మరింత ప్రేరణను ఇస్తుందన్నారు.కళాశాల సాధించిన ప్రగతి, విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన విజయాల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి వెల్లడించారు. ఎంకామ్ విద్యార్థిని షేక్ షహనాజ్, ఎంబిఏ విద్యార్థి కె.అనంతలక్ష్మి, ఎంఎస్‌సి గణితం వై.నాగమణి, ఎంఎస్‌సి ఫిజిక్స్ బి.దుర్గాలావణ్య, ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్ కె.నాగసాయిరమ్య, ఎంఎస్‌సి కెమిస్ట్రీ జుబేర్ అహ్మద్, ఎంసిఏ ఎన్.సాయిలీలకు ప్రతిభా పురస్కారాలు అందించారు. బి.కాం జనరల్ టాపర్ నరేంద్ర సాయి, బి.కాం.కంప్యూటర్ అప్లికేషన్స్ టాపర్ షేక్ ఫారినా, బి.ఎస్సీ. బిజెడ్‌సిలో టాపర్ షేక్.ఐషాసుల్తాన, బి.బి.ఎ టాపర్ జి.శ్వేత, ఇంటర్ ఎంపిసి టాపర్ పి.గౌస్య పురాస్కరాలు అందుకున్నారు. ఈ సభలో వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, అధ్యాపకులు డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి, డాక్టర్ డి వి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సయ్యద్ జియావుద్దీన్

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

స్థానిక మహిళా ప్రాంగణంలోని ఎస్.టి. బాలికల పాఠశాల వసతి గహాన్ని, కళాశాల వసతిగృహాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ సందర్శించారు. వసతి గహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల గురించి, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి స్కూల్ వసతి గృహం వార్డెన్ జి.హిమశిల్ప, కళాశాల వార్డెన్ రాజేశ్వరితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ జియావుద్దీన్